
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 294 | హైదరాబాద్ | బుధవారం | 10 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




# పాలమూరుకు మహర్దశ

- రూ 396.09 కోట్లతో అభివృద్ధి పనులకు రేవంత్ శ్రీకారం..
- వివిధ అభివృద్ధి పనులు సీఎం రేవంత్ శంకుస్థాపన
- సీఎం హోదాలో తొలిసారి పాలమూరు రాక
- పాలమూరు యూనివర్సిటీలో పలు పనులు
- అకాడమిక్ బ్లాక్, గ్యాలరీ నిర్మాణం
- సంతోషం వ్యక్తం చేస్తున్న స్టూడెంట్స్




**తెలంగాణ వీణ/హైదరాబాద్/మహబూబ్‌నగర్,జూలై9:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం హోదాలో తొలిసారి మహబూబ్‌నగర్ జిల్లాలో మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ. 396.09 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ. 42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, అలాగే రూ.13.44 కోట్లతో ఎస్టీపీ భవనానికి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులకు, ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10కోట్లతో బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు..

వివరాలు 2లో



## పరీక్షల వాయిదాపై సీఎంవి పరిణితి లేని వ్యాఖ్యలు: హరీశ్‌రావు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై9:** పరీక్షల వాయిదాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డివి పరిణితి లేని వ్యాఖ్యలని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి గతం మరిచిపోయి నట్టున్నారని ఎద్దేవా చేశారు.నాడు.. గ్రూప్-2, టెట్ ఎగ్జామ్ వాయిదా వేయాలని అభ్యర్థులు అడిగితే మద్దతు తెలపలేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక ఒక మాటా? అని నిలదీశారు. ఊసరవెల్లి కూడా రేవంత్‌రెడ్డిని చూసి సిగ్గుపడుతుందని మండిపడ్డారు.విద్యార్థులు, నిరుద్యోగుల ఆశయాలతో, జీవితాలతో రాజకీయం చేసి.. అధికారంలోకి వచ్చాక వారి ఆకాంక్షలను పక్కనపెట్టి నడిరోడ్డున పడేలా చేశారని ఆక్షేపించారు. డీఎస్సీ వాయిదా వేయాలని కోరితే అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

వివరాలు 2లో

## గ్రామ సమైక్య సంఘాలకు రూ.కోటి చొప్పున సాయం..

### - సీఎస్ శాంతి కుమారి



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై9:**వచ్చే ఐదేండ్లలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైక్య సంఘాలకు రూ.కోటి చొప్పున ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.తద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సీఎం ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. వన మహోత్సవం, మహిళాశక్తి, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, వ్యవసాయ సంబంధిత అంశాలు, ధరణి, ఉద్యోగుల బదిలీలు, గృహనిర్మాణం తదితర అంశాలపై మంగళవారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ ఆర్‌ఎం డోబ్రియాల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్, సెర్ప్ సీఈఓ దివ్య, మున్సిపల్ శాఖ డైరెక్టర్ గౌతమ్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

### ప్రస్తుత సీజన్‌లో 20.02 కోట్ల మొక్కలు నాటనున్నాం

రాష్ట్రంలో ప్రస్తుత సీజన్ లో 20.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించామని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. రాష్ట్రంలో సరిపడ మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఇటీవలి కాలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాల మేరకు నాణ్యమైన మొక్కలను నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు. నాటిన ప్రతీ మొక్క ను జియోటాగింగ్ చేయడంతో పాటు

వివరాలు 2లో

## భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం




**తెలంగాణవీణ/మాస్కో,జూలై9:**రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని అనవారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయిం చుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే అన్నారు దేశం మారుతోందని ప్రపంచమంతా గర్విస్తోందన్నారు.విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి

వివరాలు 2లో

## 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేత

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,జూలై9:** ప్రముఖ కార్పొరేట్, యోగా గురు రామ్‌దేవ్ బాబాకు చెందిన పతాంజలి గ్రూపు 14 రకాల ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేసినట్లు స్పష్టం చేసింది.ప్రజలను తప్పుదోవ పట్టించే ఉత్పత్తుల ప్రకటనలపై ఆ సంస్థపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయమై పతాంజలి గ్రూపునపై ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా.. తమ సంస్థకు చెందిన తయారీ లైసెన్స్ రద్దు అయిన 14 రకాల ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేశామని పతంజలి ఆయుర్వేద బుధవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఆ ఉత్పత్తులను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా ఉన్న తమ ఫ్రాంఛైజీ స్టోర్లను ఆదేశించినట్లు పేర్కొంది. అలాగే వాటికి సంబంధించిన ప్రకటనలను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది.






## మీరు తయారు చేసిన కార్యకర్తను...

- ఏ కష్టమొచ్చినా అండగా ఉంటా..అహంకారం దరి చేరనీయ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వేములవాడను అన్ని విధాలా అభివృద్ధి
- రాజకీయాలకు అతీతంగా సమష్టిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి
- వేములవాడ 'కృతజత' సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్
- కుల, వృత్తి సంఘాల నాయకులకు మంత్రి సన్మానం

## 16న ఏపీ క్యాబినెట్ సమావేశం..

**తెలంగాణ వీణ/అమరావతి,జూలై9:** ఏపీలో కూటమి ప్రభుత్వ క్యాబినెట్ 16న సమావేశం కానుంది. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ఈ క్యాబినెట్ భేటీ జరగనుంది. ఈ నెల 22 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, ఈ నెల 16న జరిగే క్యాబినెట్ భేటీలో ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్ కు ఆమోదంపై చర్చించనున్నారు.ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం అమలు చేయాల్సిన పథకాలపైనా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.



## పాత్రికేయులకు ఇచ్చిన మాట తప్పం: మంత్రి పొన్నం ప్రభాకర్

- వివరాలు 2లో

# పరీక్షల వాయిదాపై సీఎంవి పరిణితి లేని వ్యాఖ్యలు: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి... అభ్యర్థులు, నిరుద్యోగులపై ఇలా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం ఏంటని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాత్రి, పగలు తేడా లేకుండా అభ్యర్థులు పోరాటం చేస్తుంటే సానుభూతి చూపాల్సింది పోయి, రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. సమస్యకు పరిష్కారం చూపకుండా నిందలు మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

# యువతకు ఉపాధి లేకుండా చేయడమే మోడీ లక్ష్యం: ఖర్గే



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,జూలై9:** యువతకు ఉపాధి లేకుండా చేయడమే మోడీ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారం ధ్వజమెత్తారు.నిరుద్యోగంపై వెలువడిన పలు సర్వేలను ఉదహరిస్తూ బీజేపీ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. నిరుద్యోగంపై సిటీగ్రూప్ ఇచ్చిన స్వతంత్ర ఆర్థిక సర్వేను కూడా మోడీ ప్రభుత్వం ఖండించవచ్చని ఎద్దేవా చేశారు. అయితే ప్రభుత్వ నివేదికను ఎలా తిరస్కరిస్తారని పేర్కొన్నారు. గత పదేళ్లుగా కోట్లాది మంది యువకుల కలలను చిన్నాభిన్నం చేసిన బాధ్యత మోడీ ప్రభుత్వానిదేనన్నది నిజమని స్పష్టం చేశారు. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ ప్రకారం.. తయారీ రంగంలో అన్‌ఇన్కార్పొరేటెడ్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్ వార్షిక నివేదిక ప్రకారం.. 2015-2023 మధ్య ఏడేళ్లలో చట్టబద్ధం కాని సంస్థల్లో 54 లక్షల ఉద్యోగాలు పోయాయి. 2010-11లో భారతదేశవ్యాప్తంగా 10.8 కోట్ల మంది ఉద్యోగులు తయారీ రంగంలో, వ్యవసాయేతర ఎంటర్ప్రైజెస్లో ఉద్యోగులు పనిచేశారు. 2022-23 నాటికి ఈ సంఖ్య 10.96 కోట్లకు చేరింది. అంటే 12ఏళ్లలో 16 లక్షల స్వల్ప పెరుగుదల నమోదైందని అన్నారు. పట్టణాల్లో నిరుద్యోగ రేటు ఈ ఏడాది నాలుగవ త్రైమాసికంలో 6.7 శాతంగా ఉన్నట్లు పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) వెల్లడించిందని అన్నారు. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) డేటాను చూపుతూ మోడీ ప్రభుత్వం అధికారిక రంగంలో ఉపాధి కల్పనకు గండికొట్టింది. అయితే డేటా వాస్తవమేనని భావించినప్పటికీ.. 2023లో కొత్త ఉద్యోగాల్లో 10 శాతం క్షీణత కనిపించిందని అన్నారు.నిరుద్యోగం పెరుగుదల, విద్యావంతులలో అధిక నిరుద్యోగం, శ్రామిక శక్తిలో మహిళల తక్కువ భాగస్వామ్యం దేశంలో ప్రబలంగా ఉందని ప్రభుత్వ సమాచారాన్ని విశ్లేషించిన అనంతరం ఐఐఎం లక్నో విడుదల చేసిన సర్వేలో పేర్కొంది. స్వతంత్ర ఆర్థిక నివేదికలను మోడీ ప్రభుత్వం తిరస్కరిస్తోందని, ఎందుకంటే అవి బిజెపి ప్రభుత్వ కప్పిపుచ్చుకునే సిగ్గులేని ప్రయత్నాలను బహిర్గతం చేస్తున్నాయని అన్నారు.దేశంలో ప్రస్తుత నిరుద్యోగ రేటు 9.2 శాతానికి చేరిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) నివేదిక పేర్కొంది. మహిళల్లో అత్యధికంగా 18.5 శాతంగా ఉందని అన్నారు. ఐఎల్ఒ నివేదిక ప్రకారం.. దేశంలోని నిరుద్యోగుల్లో 83 శాతం యువత ఉన్నారు. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం.. 2012-2019 మధ్య సుమారు 7 కోట్ల మంది యువత శ్రామిక శక్తిలో చేరారు. కానీ ఉపాధిలో సున్నా వృద్ధి - 0.01 మాత్రమేనని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని 25 ఏళ్లలోపు గ్రాడ్యుయేట్లలో 42.3 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని ఖర్గే 2023 అజీమ్ ప్రేమ్జీ యూనివర్సిటీ నివేదికను ప్రస్తావించారు. భారతదేశంలో ఏడాదికి 1.2 కోట్ల ఉద్యోగాలు అవసరం. 7 శాతం జిడిపి వృద్ధి కూడా యువతకు తగినంతగా ఉద్యోగాలను సృష్టించదు. మోడీ ప్రభుత్వ హయాంలో సగటున 5.8శాతం జిడిపి వృద్ధి రేటును మాత్రమే సాధించిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేదా ప్రైవేట్ సెక్టార్, స్వయం ఉపాధి లేదా అసంఘటిత రంగం ఏదైనా మోడీ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉపాధి లేకుండా చేయడమేనని ఖర్గే ఎద్దేవా చేశారు.

# ఒక్కో మహిళకు రేవంత్ సర్కార్ రూ.20వేలు బాకీ: కిషన్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై9 :** ఎన్నికల్లో మహిళలకు అనేక హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు వాటిని విస్మరించారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.'మహిళలకు ప్రతి నెలా రూ.2,500, కళ్యాణ లక్ష్మి కింద రూ.లక్ష నగదుతోపాటు తులం బంగారం ఇవ్వలేదు. విద్యార్థినులకు స్కూటీలు పంపిణీ చేయలేదు. రేవంత్ సర్కార్ ఒక్కో మహిళకు ప్రస్తుతం రూ.20వేలు బాకీ ఉంది. వారి తరఫున మేం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం' అని స్పష్టం చేశారు.



# పాత్రికేయులకు ఇచ్చిన మాట తప్పం: మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణవీణ/హైదరాబాద్:** పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన మాటను తప్పేది లేదని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి , హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం పాల్గొన్నారు. హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్... ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిగా మీడియా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధి, అంకితభావంతో నిర్వర్తించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి , వాటిని పరిష్కరించడంలో మీడియాది ప్రముఖ పాత్ర ఉంటుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో హెచ్.యూ.జేటో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాత్రికేయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే న్యాయం జరుగుతుందన్నారు. అక్రిడేషన్ , హెల్త్ కార్డ్స్ , ఇండ్ల స్థలాల సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ మెమోరియల్ అవార్డ్ స్మారక పురస్కారాన్ని సీనియర్ జర్నలిస్ట్ , ఐజేయు కార్యదర్శి వై నరేందర్ రెడ్డి కు ప్రధానం చేశారు. మీడియా అకాడమీ ఛైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి , టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన కె.విరాహత్ అలీలతో పాటు, కార్యదర్శి వి.యాదగిరి , కోశాధికారి వెంకట్ రెడ్డి , కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి , హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బొమ్మగాని కిరణ్ కుమార్ , టియుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు ఏ.రాజేష్ , అనిల్ , గౌస్



మోహినుద్దీన్ తదితరులను మంత్రి పొన్నం సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు. ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ , ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ. మాజీద్ , ఐజేయు కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ , హెచ్.యూ.జే కార్యదర్శి అబ్దుల్ హమీద్ షౌకత్ , ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి , తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు , వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరుకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

## దేవరకద్రలో డిగ్రీ కాలేజీ భవనం..

దేవరకద్రలో రూ.6.1కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో చేపట్టనున్న కేజీవీబీ భవన నిర్మాణానికి, గండీడ్ లో రూ.6.2 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సీసీ రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ పనులకు, రూ.276.80 కోట్లతో ఎస్టీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## పాలమూరులో వన మహోత్సం.. మొక్కలు నాటిన రేవంత్

అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆలయంలో మొక్కలు నాటారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.అనంతరం, జిల్లా అభివృద్ధిపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యంపై సమీక్షించనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి, చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఐదుగురు కలెక్టర్లు, ఇతర అధికారులు సీఎం సమీక్షలో పాల్గొన్నారు.

# మీరు తయారు చేసిన కార్యకర్తను...

**- ఏ కష్టమొచ్చినా అండగా ఉంటా..అహంకారం దరి చేరనీయ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వేములవాడను అన్ని విధాలా అభివృద్ధి - రాజకీయాలకు అతీతంగా సమష్టిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి - వేములవాడ 'కృతజత' సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ - కుల, వృత్తి సంఘాల నాయకులకు మంత్రి సన్మానం**

**తెలంగాణ వీణ/వేములవాడ, జూలై9 :** తాను ప్రజలు తయారు చేసిన కార్యకర్తనని, కింది స్థాయి నుండి ఎదిగిన వ్యక్తినని, ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలకు, కుల సంఘాల నాయకులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ధన్యవాదాలు తెలిపారు. తనను గెలిపించిన వారికి సాయం చేయడం బాధ్యతగా భావిస్తానే తప్ప ఎన్నడూ అధికారం ఉందని అహంకారంతో వ్యవహరించనని స్పష్టం చేశారు. తన బాధ్యతను ఎన్నడూ వారిపై పెట్టనని, కానీ వారి బాధ్యతలను తాను మోసేందుకు సిద్ధంగా ఉన్నానని బండి సంజయ్ అన్నారు.కేంద్ర మంత్రిగా ఉన్నందున వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకు వొచ్చి అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సిద్ధమని, ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని సంజ్ అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలకు కృతజతలు తెలిపేందుకు వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సభకు బండి సంజయ్ హాజరై వివిధ కుల, వృత్తి సంఘాల నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా సభకు హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ%ౌ%తనను భారీ మెజారిటీతో గెలిపించిన అందరికీ రెండు చేతులు జోడిరచి ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిని చేయడంలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. భారీ మెజారిటీతో తనను గెలిపించినందునే తనకు ప్రధాని మోదీ కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బాధ్యతలు అప్పగించారని, ప్రజల నమ్మకాన్ని తాను ఎన్నడూ వమ్ము చేయనని అన్నారు.కొన్ని పార్టీలకు బాంబు పేలుళ్లు లేవని, అర్ధరాత్రి నక్సలైట్ల హత్యల్లేవని బోర్ కొడుతుందట అంటూ ఎద్దేవా చేశారు. అవేమీ లేకుండా చేసిన వ్యక్తి మోదీ అని, ఒకవేళ మోదీ ప్రభుత్వం లేకుంటే 370 ఆర్టికల్ రద్దు చేసే సాహసం ఎవరూ చేసేవాళ్లు కారన్నారు. మొన్నటి వరకు పార్లమెంట్ చేసే చట్టాలు జమ్మూకాశ్మీర్‌లో వర్తించేవికాదని, భారతీయ జెండా ఎగిరేది కాదని, అందుకే 370 ఆర్టికల్‌ను రద్దు చేసినమని, ఇప్పుడు అక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, అయోధ్యలో రామ మందిర నిర్మాణం మోదీ సర్కార్ తోనే సాధ్యమైందన్నారు.ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయమన్నారు. కేంద్రం వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు సానుకూలంగా ఉన్నానని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదని అన్నారు.ఈ సారి తాను కేంద్ర మంత్రినయ్యానని, వెంటనే రాజన్న ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర పర్యటన, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిశానని, ఆయన కూడా సానుకూలంగా ఉన్నారన్నారు.నియోజకవర్గంలోని ఎమ్మెల్యే సహా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొండగట్టు, రాజన్న ఆలయాలను అభివృద్ధి చేసి తీరుతానని అన్నారు. ఈ విషయంలో అందరూ కలిసి రావాలని బండి కోరారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకుని వొచ్చి అభివృద్ధి చేస్తానని, అందరం కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెన్నమనేని వికాస్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్ తదితరులు ఉన్నారు.



# గ్రామ సమైక్య సంఘాలకు రూ.కోటి చొప్పున సాయం..

(మొదటి పేజీ తరువాయి)

వాటి మనుగడకు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో 100 శాతం ఖాళీ స్థలాలు కవర్ అయ్యే విధంగా మొక్కలు నాటేందుకు జిల్లాలోని సీనియర్ అధికారులు దత్తత తీసుకోవాలని సూచించారు. ప్లాంటేషన్ సైట్లను జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు.

## 25 వేల గ్రామ సమైక్య సంఘాలకు రూ. కోటి ఆర్థిక సహాయం

రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైక్య సంఘాలకు రూ.కోటి చొప్పున ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయం అమలుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు. స్వయం సహాయక బృందాలలో ఇప్పటికీ చేరని మహిళలందందరినీ చేర్పించాలని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ ల తయారీ పనులను సకాలం లో పూర్తి చేసి ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. రెండో సెట్ యూనిఫామ్ ల పనులను కూడా త్వరలోనే పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని జిల్లాల్లో ఇందిరా క్యాంటీన్ ల ఏర్పాటు ను త్వరితగతిన ప్రారంభమయ్యేలా చొరవ చూపించాలన్నారు. ఇంకా అసంపూర్తిగా గా ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను రెండు వారాల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో పంటసాగు

గతేడాది ఇప్పటి వరకూ 44 లక్షల ఎకరాల్లో నాట్లు పడగా ప్రస్తుత వానా కాలం సీజన్ లో ఇప్పటికే 50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారని సీఎస్ శాంతి కుమారి అన్నారు. అన్ని మండలాల్లో సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీని జిల్లా కలెక్టర్లు ప్రతీ రోజూ పర్యవేక్షించాలని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 9 ఉమ్మడి జిల్లాల్లో రైతు భరోసా సదస్సులను నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులకు ఆయా జిల్లాలోని రైతులు, రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక ప్రస్తుత వర్షాకాల సీజన్ లో అతిసార, డెంగ్యూ, మలేరియా, చికన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యాధుల ఆనవాళ్లు కన్పించిన జిల్లాల్లో మరింత అప్రమత్తతతో ఉండాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో 24 / 7 పనిచేసే హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలన్నారు.

## 20 లోగా బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలి

ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ఈనెల 20 లోగా ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో దాదాపు 49 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున, ఒక్కో పాఠశాల ఏర్పాటుకు కనీసం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని వెంటనే సేకరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. భూసంబంధ వివాదాల పరిష్కారం కోసం అందిన దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్లు మరింత శ్రద్ధ వహించాలని ఆమె చెప్పారు.

# భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

గర్విస్తున్నారని చెప్పారు.మహిళలను లక్షాధికారులను చేస్తున్నామన్నారు. భారత్‌లో పేదల కోసం 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. భారత్ జీ20 సదస్సును సమర్థవంతంగా నిర్వహించి ఒదన్నారు. కోవిడ్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సురెన్స్ స్కీంను అమలు చేస్తున్నామని తెలిపారు. 2024కు ముందు దేశం నిరాశతో ఉండేది.. ఇపుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు. డిజిటల్ పేమెంట్స్ తో కొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చెప్పారు మోదీ. ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశంలో రైల్వే బ్రిడ్జి నిర్మించామని.. పదేళ్లలో 40 వేల కి.. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశామని, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో140 కోట్ల మంది భారతీయుల పాత్ర ఉందన్నారు. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబురాలు చేసుకుంది.. చివరి వరకు టీమిండియా పోరాడింది. ఒటమి ఒప్పుకోని వారినే విజయం వరిస్తుందన్నారు. భారత్ రష్యా మధ్య సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు. 10 సంవత్సరాలలో సెకండక్టర్ల నుంచి ఎలక్ట్రానిక్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వరకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల వరకు మరింత వేగంగా అభివృద్ధి చెందబోతున్నామని చెప్పారు. సవాళ్లను స్వీకరంచడంలో భారత్ ముందంజలో ఉంటుందన్నారు. ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది.ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంది అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యా నించారు.

## వివాహేతర సంబంధం ఉందని భార్యను హత్య చేసిన భర్త ?

**- మృతురాలి సోదరి మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ల ఫిర్యాదు భర్తపై హత్య నేరం కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న మల్కాజిగిరి పోలీసులు**



**తెలంగాణ వీణ, మల్కాజిగిరి:** భార్య అక్రమ సంబంధం ఉందని అనుమానంతో భర్త,భార్యను తీవ్రంగా గాయపరచి హత్య చేసిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మల్కాజిగిరి సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాలు ప్రకారం.. మల్కాజ్గిరి పివిఎల్ కాలనీలలో నివసించే ఆకుల రాజేందర్( 45),, భార్య కృష్ణకుమారి( 38) రాజేంద్ర కార్ డ్రైవింగ్ పనిచేస్తుండేవాడు, భార్య కాచిగూడ లోని నర్స్ షరాఫ్ ఆఫ్ హాస్పిటల్లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తుంది. భార్యకు వేరే వారితో అక్రమ సంబంధం ఉందని అనుమానంతో బారిన తరచుగా వేధించేవాడు రాజేందర్. 8వ తారీకు రాత్రి భార్యపై అనుమానం పెంచుకొని ఆమెను తీవ్రంగా కొట్టడం ఇంట్లో అనువాద అనుమాన స్థితిలో పడి మృతి చెందింది. మృతి ర్యాలీ సోదరి జ్యోతి మలకాజ్గిరి పోలీసులకు క్రియేట్ చేసింది. పోలీసులు సంఘటన స్థానం చేరుకొని వివరాలను సేకరించి మృతదేహాన్ని గాంధీకి తరలించారు. భర్త రాజేందర్ పై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.



మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్లో సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులకు CEIR పోర్టల్ ద్వారా గుర్తించి వాటిని రికవరీ చేసి పోగొట్టు కున్న వారందరికీ తిరిగి ఇచ్చివేయడం జరిగిందని 13 సెల్ ఫోన్‌లను అందజేశామని మల్కాజ్గిరి సిఐ సత్యనారాయణ, డి ఐ శ్రీశైలం,ఎస్సైలుక్రైమ్‌టీం కుమార్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.
– తెలంగాణ వీణ,మల్కాజిగిరి

## సీపీ చేతుల మీదుగా 2,45,000 వేలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**తెలంగాణ వీణ,విశాఖపట్నం, జులై 9:** విశాఖ సిటీలోని మహారాణిపేట పోలీస్ స్టేషనులో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బ్రెయిన్ ట్యూమర్‌తో మృతి చెందిన మద్దు చెల్లాయమ్మకు, మానవతా దృక్పథంతో ఆమె యొక్క కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలనే తలంపుతో ఆమె బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్స్ రూ. 2,45,000/- నగదును డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్,. కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ చేతులమీదుగా ఆమె కుటుంబసభ్యులకు అంద జేయడం జరిగినది. ఆర్థిక సహాయం అందజేసి,తోటి బ్యాచ్ మేట్ కుటుంబానికి తోడుగా నిలిచిన సిబ్బందికి సీపీ అభినందించారు.

## బాలుడు మృతి



**తెలంగాణ వీణ/కరీంనగర్, జులై 9:** కరీంనగర్‌లోని అందుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న శ్రీ వాత్సవ్ అనుమానాస్పద మృతి పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోట చెందిన శ్రీ వాత్సవ్(12) ఒకటో తరగతి నుండి ఇక్కడే అంధుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి. తోటి విద్యార్థులు చెప్పిన కథనం ప్రకారం మధ్యాహ్న భోజనం కొరకు వెళ్లే ముందు టవల మెడకు చుట్టుకోవడంతో బిగిసుకున్న టవల ఆ సమయంలో రూములో ఎవరు లేకపోవడంతో మృతి చెంది. తోటి విద్యార్థి అక్కడికి వచ్చే టైంకు ఏదో వాసనతో వస్తుందని గమనించి వార్డెన్ కు తెలియపరచడంతో గదిలో కచ్చి చూడడంతో వేలాడుతున్న బాలుడిని ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన స్టాఫ్ రూమ్ లో లేకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే బాలుడు చనిపోయినట్లు బాలుడి మామ ముత్యంరంజిత మండి పడుతున్నారు. ముత్యం రంజిత్, బాలుడి మామ. ముప్పిరితోట. నర్మదా, అంధుల ప్రిన్సిపాల్, బైట్.. నాగుల కనకయ్య గౌడ్, బిసి సంఘాల నేత. న్యాయం చేయాలని కోరుతున్నారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికికొత్తపల్లిఎస్ఐ.సాంబమూర్తి సిఐ.ప్రదీప్ కుమార్ లు పరిశీలించారు.

# ఆషాడ మాస బోనాల ఉత్సవాలకు ముస్తాబైన శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):**కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని బూడిదగడ్డ సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలకు ముస్తాబయింది. ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే ఆషాడ మాస బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారు ఆలయం 1963వ సంవత్సరములో స్థాపించబడింది. 1995 సంవత్సరము నుండి శ్రీ నరేంద్ర భవాని స్వామి ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయాన్ని సుందరంగా మార్చి అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుంది. భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం ఆషాడ మాస



బోనాల జాతర మహోత్స కార్యక్రమాన్ని 29 సంవత్సరాలుగా కొనసాగుతుండడం వల్ల భక్తుల పాలిట కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం వెలుగొందుతుంది. అమ్మ దయతో ప్రతి ఏడాది అత్యంత వైభవముగా బోనాల జాతర జరుగుతుంటుందని భక్తులు పేర్కొనడం గమనార్హం. ఉత్సవాల సమయంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందుతారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది కూడా జరిగే బోనాల జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పొదెం సేవలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- వీరయ్యకు అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి ఇవ్వడం హర్షణీయం - పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాధం**
**- పినపాక కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు**

**పినపాక/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** పిసిసి ఉపాధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి ఇవ్వడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాధం ఆధ్వర్యంలో మంగళవారం బయ్యారం క్రాస్ రోడ్ లో విజయోత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి జై పొదెం వీరన్న నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి క్రాస్ రోడ్ జంక్షన్ లో టపాసులు కాల్చి సంబరాలు



జరుపుకున్నారు. అనంతరం రామనాథం మాట్లాడుతూ నీతికి నిజాయితీకి కట్టుకున్న విలువలకు నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం పొదెం వీరయ్య అని కొనియాడారు. అడవి తల్లి బిడ్డగా పేరున్న వీరన్న ఏజెన్సీలో నెలకొన్న పోడు భూముల వివాదాలు సమర్థవంతంగా పరిష్కరిస్తారనే నమ్మకంతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. ఎందరో పార్టీలు మారినా ఎన్ని కుట్రలు చేసినా తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ వీడలేదని వీరన్న విధేయతకు మెచ్చి రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ జక్కా వెంకటేశ్వర్లు, మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ మదర్ సాహెబ్, ఎస్టీ సెల్ నాయకులు కొమరం రమేష్, యాలం బుజ్జిబాబు, రైతు కిసాన్ నాయకులు ఏలూరి వెంకట రెడ్డి, సీనియర్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తాల్లూరి కాంతారావు, వంక నరసింహ రావు, కాయం జగపతి రావ్, కొమరం వెంకటేశ్వర్లు, మునిగల వెంకటేశ్వర్లు, స్వతంత్ర రెడ్డి, చెట్టిపల్లి గంగరాజు, యువనాయకులు కొండేరు సంపత్, బోడ లక్ష్మణ్ రావ్, గిద్దె వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జయాబచ్చన్‌కు సీనియర్ సిటిజన్ల కృతజ్ఞతలు...

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ, జులై 09:** ఎంపీ జయ బచ్చన్ పార్లమెంటులో చాలా ముఖ్యమైన సమస్యను లేవనెత్తారు, దాని కోసం మేము ఆమె ప్రసంగం క్రింద పునరుత్పత్తి చేసినందుకు ఆమెకు నమస్కరిస్తున్నాము. "సీనియర్ సిటిజన్లను చంపండి. ప్రభుత్వం అందరినీ చంపాలి. 65 ఏళ్ల తర్వాత పౌరులు ఎందుకంటే ఈ దేశ నిర్మాతలపై దృష్టి పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. "భారతదేశంలో సీనియర్ పౌరుడిగా ఉండటం నేరమా? భారతదేశంలోని సీనియర్ పౌరులు 70 సంవత్సరాల తర్వాత వైద్య బీమాకు అర్హులు కాదు, వారు ఈ.ఎం.ఐ పై రుణం పొందరు. డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వలేదు. వారికి ఏ పనీ ఇవ్వరు, అందువల్ల వారు మనుగడ కోసం ఇతరులపై ఆధారపడతారు. వారు పదవీ విరమణ వయస్సు వరకు అంటే 60-65 వరకు అన్ని పన్నులు, బీమా ప్రీమియంలు చెల్లించారు. ఇప్పుడు సీనియర్ పౌరులు అయిన తర్వాత కూడా, వారు అన్ని పన్నులు చెల్లించాలి. భారతదేశంలో సీనియర్ పౌరుల కోసం ఏ పథకం లేదు. రైల్వే/విమాన ప్రయాణంలో 50% తగ్గింపు కూడా నిలిపివేయబడింది. చిత్రం యొక్క మరొక వైపు ఏమిటంటే, రాజకీయాలలో ఉన్న సీనియర్ పౌరులకు ఎమ్మెల్యే, ఎంపీ లేదా మంత్రికి సాధ్యమైన ప్రతి ప్రయోజనం ఇవ్వబడుతుంది మరియు వారికి పెన్షన్లు కూడా లభిస్తాయి. ఇతరులందరికీ (కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు తప్ప) ఒకే విధమైన సౌకర్యాలు ఎందుకు నిరాకరించబడుతున్నాయో అర్థం చేసుకోవడంలో విఫలమయ్యాను. పిల్లలు తమ గురించి పట్టించుకోకపోతే, వారు ఎక్కడికి వెళ్తారో ఊహించుకోండి. దేశంలోని పెద్దలు ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెళితే అది ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుంది. పరిణామాలను ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రభుత్వాన్ని మార్చే శక్తి శ్రీమతికి ఉంది, వారిని పట్టించుకోవద్దు. ప్రభుత్వాన్ని మార్చడానికి వారికి జీవితకాల అనుభవం ఉంది. వారిని బలహీనులుగా భావించవద్దు! వృద్ధుల ప్రయోజనాల కోసం చాలా పథకాలు అవసరం. సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చు చేస్తుంది, కానీ పౌరుల గురించి ఎప్పుడూ గుర్తించదు. దీనికి విరుద్ధంగా, బ్యాంకుల వడ్డీ రేట్ల తగ్గింపు కారణంగా సీనియర్ పౌరుల




ఆదాయం తగ్గుతోంది. కుటుంబం %డ% స్వీయ పోషణ కోసం వారిలో కొందరు తక్కువ పెన్షన్ పొందుతున్నట్లయితే, అది కూడా ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తుంది. కాబట్టి సీనియర్ పౌరులు కొన్ని ప్రయోజనాల కోసం పరిగణించాలి: (1) 60 ఏళ్లు పైబడిన పౌరులందరికీ తప్పనిసరిగా పెన్షన్ ఇవ్వాలి (2) ప్రతి ఒక్కరికీ హోదా ప్రకారం పింఛన్ ఇవ్వాలి (3) రైల్వే, బస్సు %డ% విమాన ప్రయాణాలలో రాయితీ. (4) చివరి శ్వాస వరకు అందరికీ బీమా తప్పనిసరిగా ఉండాలి %డ% ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలి. (5) సీనియర్ పౌరుల కోర్టు కేసులు ముందస్తు నిర్ణయానికి ప్రాధాన్యత ఇవ్వాలి. (6) అన్ని సౌకర్యాలతో ప్రతి నగరంలో సీనియర్ పౌరుల గృహాలు (7) 10 -15 ఏళ్ల పాత కార్లను రద్దు చేసే నిబంధనను ప్రభుత్వం సవరించాలి. ఈ నిబంధన కేవలం వాణిజ్య వాహనాలకు మాత్రమే వర్తింపజేయాలి. మా కార్లు లోన్‌పై కొనుగోలు చేయబడ్డాయి,మా ఉపయోగాలు 10 సంవత్సరాలలో 40 నుండి 50000 కిమీ మాత్రమే. మా కార్లు కొత్తవాటిలా బాగున్నాయి. మా కార్లు స్క్రాప్ చేయబడితే, మాకు కొత్త కార్లు ఇవ్వాలి. దీనిని అన్ని సోషల్ మీడియాలో షేర్ చేయాలని నేను సీనియర్ పౌరులు మరియు యువత అందరినీ అభ్యర్థిస్తున్నాను. "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్" అంటూ అన్నివేళలా చిత్తశుద్ధితో మాట్లాడే ఈ ప్రభుత్వం జాతి నిర్మాణంలో తమవంతు కృషి చేసి ఇప్పుడు అత్యున్నత స్థాయికి చేరుకున్న వారి అభ్యున్నతికి కొంతైనా కృషి చేస్తుందని ఆశిద్దాం." దయచేసి మీ స్నేహితులు, సీనియర్ పౌరులు మరియు శ్రేయోభిలాషులతో భాగస్వామ్యం చేయండి.

## అమ్మవారు అందరిని చల్లగా చూడాలి: మాజీ బోర్డు ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** ఆషాఢమాసం సందర్భంగా బోర్డు మూడో వార్డు ఈద్గా అంబేద్కర్ నగర్ లోని శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయంలో అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు . ఆలయ కమిటీ సభ్యుల తో కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ కంటోన్మెంట్ తో పాటు రాష్ట్ర ప్రజలు చల్లంగా ఉండాలని అమ్మవారిని ప్రార్దించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం రోజు అంబేద్కర్ నగర్ లో కొలువై ఉన్న అమ్మవారి కళ్యాణం జరిపించడం ఆనవాయితీ అని అన్నారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దాల్ రాజు,రాములు,శంకర్,కృష్ణ, రమేష్, వీరేష్, సారమ్మ,యాదమ్మ ప్రశాంత్ ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు..



**తెలంగాణ వీణ/ఓయూ:** సమ్మక్క-సారలమ్మ ధిక్కార వారసత్వాన్ని కొమురం భీం పోరాట తత్వాన్ని పుణికిపుచ్చు కున్న.. ఆదివాసి ఆడబిడ్డ, ములుగు ప్రజల ముద్దుబి అడవి తెలంగాణ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు మాట్లాడు... తన మన అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకునే సీతమ్మ మా ధనసరి సీతక్క అని అన్నారు. ఆదివాసీ విలవేల్పుల ఆశీస్సులతో భవిష్యత్తులో హోంమంత్రితో పాటు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఆదివాసీ వీల వేల్పుల కృపాకటాక్షాలతో సీతక్క ఆర్థికంగా, రాజకీయంగా ఆయురారోగ్యాలతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆదివాసి దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వాలువాయి ఉషా కిరణ్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, ఓయూ జేఏసీ నేతలు గాదె వెంకట్, వలిగొండ నరసింహ, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరేం అరుణ్ కుమార్ కుమార్, గౌరివేని ప్రవీణ్ కుమార్, నాయకులు

## ఘనంగా ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు...

**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** కంటోన్మెంట్ ఒకటో వార్డులోని బాపూజీ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం 15 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన అనంతరం ప్రత్యేక అభిషేకాలు అర్చనలు ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలకు ఆలయ చైర్మన్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లా రెడ్డి లు ముఖ్యఅతిథులు గా హాజరయ్యారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వేడుకల్లో నర్సింగరావు, అజిత్, రామారావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నేతాజీ నగర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు వేద పండితుల మంత్ర ఉత్సవాల మధ్య జరిగిన ఈ కళ్యాణానికి స్థానికంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



# సింగరేణిపై కేంద్రం కుట్రలను ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలి

**- ప్రతిఘటన ఉద్యమాలతో సింగరేణిని పరిరక్షిచుకుంటాం - బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను కేంద్రం విరమించుకోవాలి - కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు - దీక్షల శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** చట్టసభలో ఉన్న మందబలంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు చట్టాలను తీసుకువస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటీకు దారాదత్తం చేస్తోందని అందులో భాగంగానే తెలంగాణలోని సింగరేణి సంస్థను దశలవారీగా నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని ఈ చర్యలను ప్రతిఘటన ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు సింగరేణి గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని మంగళవారం కూనంనేని సందర్శించి సిపిఐ రాష్ట్ర సమితి పక్షాన సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెలంగాణపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని దశలవారీగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి బొగ్గు బ్లాకులను కార్పొరేట్ సంస్థలకు అదానీ అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టే చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టుపెట్టిని కేంద్రం మరో అడుగు ముందుకువేసి తెలంగాణకు మణిహారంగా ఉన్న సింగరేణిని లేకుండా చేసే చర్యలకు పూనుకుందన్నారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరిస్తే కోల్బెల్ట్ ప్రాంతాల భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారుతుందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తమై కేంద్రం చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వేలం ప్రక్రియని కేంద్రం విరమించుకొని తెలంగాణ బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, జి.వీరాస్వామి, వంగ వెంకట్, కిష్టాఫర్, కత్తెర్ల రాములు, సందెబోయిన శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, సురేందర్, పి చంద్రయ్య, ఆరె.రాజు, అంకం రాజయ్య, కె కుమార్ రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

---

# రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా చంద్ర నరేంద్ర కార్యదర్శిగా విశ్వనాథం - 21మందితో కార్యవర్గం 38 మంది కౌన్సిల్ సభ్యులతో కమిటీ ఏర్పాటు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నూతన కమిటి ఎన్నికైంది. ఇటీవల దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో జరిగిన సంఘం ద్వితీయ మహాసభలో ఎన్నికైన 59 మందితో ఏర్పాటైన నూతన కౌన్సిల్ సభ్యులు మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. గౌరవ అధ్యక్షులుగా ఏపూరి బ్రహ్మం(ఇల్లందు), సరెడ్డి పుల్లారెడ్డి (మణుగూరు), అధ్యక్షులుగా చంద్ర నరేంద్ర కుమార్(జులూరుపాడు), జిల్లా కార్యదర్శిగా ముత్యాల విశ్వనాథం (పాల్వంచ), ఆర్గనైజింగ్ కార్యదదర్శులుగా సలిగంటి శ్రీనివాసరావు(చుంచుపల్లి), చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు(సుజాతనగర్), ఉపాధ్యక్షులుగా తాళ్లూరి పాపారావు (సుజాతనగర్), మంగి వీరయ్య(మణుగూరు), ఆంద్రు వామనరావు(చర్ల), పరమ ఇమ్మానియల్(ఆళ్ళపల్లి), వాడే లక్ష్మి (పాల్వంచ), సాల్వ రవికుమార్ (అశ్వారావుపేట), సపావట్ రవి, (లక్ష్మీదేవిపల్లి), సహాయ కార్యదర్శులుగా చంద్రగిరి శ్రీనివాసరావు, కొమారి హన్మంతరావు (సుజాతనగర్), గుగులోత్ రాంచందర్ (టేకులపల్లి), బూల్లోజు వేణు(దుమ్ముగూడెం), పాండవుల బిక్షం (బూర్గంపాడు), నరాటి రమేష్(ములకలపల్లి), యాస రోశయ్య (జూలూరుపాడు), కోశాధికారిగా పద్దం విజయలక్ష్మి(దమ్మపేట)లతోపాటు మరో 59మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నరేంద్ర కుమార్, ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలను నిలదీసే సంఘం ఏఐకెఎస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మాత్రమేనన్నారు. పంటలకు గిట్టుబాటు ధర రైతు బందు పథకం డాక్టర్ స్వామినాధాన్ కమిటి సిఫారసుల అమలు పోడు భూములకు పట్టాలు సబ్సీడీ ఎరువులు విత్తనాలు రుణాలు రుణాల మాఫీ కోసం లవారి ఉద్యమాలను నిర్మిస్తామని తద్వారా జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

---

# ఉద్యోగాల పేరుతో మోసం

**- మోసగాల నుండి రూ.1,47,14,000 నగదు**
**- 04 తులాల బంగారు ఆభరణాలు**
**- ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ స్వాదీనం**
**- ఘరానా ముఠా వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** ఉద్యోగాల పేరుతో అమాయక నిరుద్యోగులను మోసం చేసిన ముఠాపై ఉక్కుపాదం మోపడం జరిగిందని ఈ విషయంలో గతంలో కొంతమందిని అరెస్టు చేయడంతో పాటుగా తాజాగా మరొకరిని అరెస్టు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. నిరుద్యోగులను ముఠా ఏ విధంగా మోసం చేశారన్నదానిపై మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అట్టి వివరాలను వెల్లడించడం జరిగింది. గత సంవత్సరం మే నెలలో భాదితుల ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. 60 మంది అమాయకులైన నిరుద్యోగుల నుండి దాసు హరి కిషన్, గుండా వినోద్ కుమార్, ఉపేంద్ర నాయుడు తాజాగా అరెస్ట్ అయిన నిందితురాలు దాసు హారికతో పాటు కొంతమంది కలిసి 2018 సంవత్సరం నుండి సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్, క్లర్కు డిపెండెంట్ జాబ్స్ గ్రూప్-2లో ఏ సి టి ఓ ఎస్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు చేపిస్తామని మాయమాటలు చెప్పి మోసాలకు పాల్పడినట్లుగా పేర్కొన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగుల వద్ద డబ్బులు వసూలు చేసిన ఈ నిందితులపై జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లుగా తెలిపారు. నిరుద్యోగుల నుంచి ముఠా సుమారు రూ.4,08,00,000(అక్షరాల నాలుగు కోట్ల ఎనిమిది లక్షలు) వసూలు చేసినట్లు తేలిందన్నారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం 13 మంది నిందితులను గుర్తించి ఇప్పటివరకు పదిమందిని అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు. ఇట్టి కేసులో అరెస్టు అయిన నిందితుల వద్ద నుండి ఇప్పటివరకు రూ.1,47,14,000 నగదుతో పాటు 04 తులాల బంగారు ఆభరణాలు ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అట్టి చీటింగ్ చేసి సంపాదించిన డబ్బుల ద్వారా నిందితులు కొనుగోలు చేసిన సుమారు 92.5 తులాల బంగారు ఆభరణాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లోన్ తీసుకున్నట్లు నిందితులు తెలిపినట్లుగా ఎస్పీ వివరించారు. వాటిని కూడా వీలైనంత త్వరగా చట్ట ప్రకారం స్వాదిన పరచుకోవడం జరుగు తుందన్నారు. ఇంకా ఈ కేసులో పరారీలో ఉన్న ముగ్గురు నిందితులు రూహత్ బేగ్, ఉపేందర్ నాయుడు, రవిరాజ్ లను కూడా త్వరలోనే పట్టుకోవడం జరుగు తుందని చెప్పారు. ఇట్టి కేసులో నిందితులను పట్టుకుని విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా వ్యవహరించిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ప్రవీణ్ తో పాటు సిబ్బందిని కూడా ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లుగా ఎస్పీ పేర్కొన్నారు. నిరుద్యోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇలాంటి వాళ్ళు చాలామంది ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేస్తూ సమాజంలో తిరుగుతు న్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నట్లుగా ఎస్పి రోహిత్ రాజు తెలిపారు.

బుధవారం 10 జూలై 2024

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం...

హైదరాబాద్



# ఇ- ఎఫ్ఐఆర్‌ల ద్వారా మహిళలపై జరిగే నేరాలకు అడ్డుకట్ట...

**తెలంగాణ వీణ,మల్కాజ్‌గిరి:** ఎలక్ట్రానిక్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్స్ (ఇ-ఎఫ్ఐఆర్‌లు) ద్వారా మహిళలపై నేరాలను నియంత్రించడానికి బి ఎన్ ఎస్ పరివర్తనాత్మక విధానాన్ని పరిచయం చేసినట్లు వేణు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణ శ్రద్ధ అవసరమయ్యే అటువంటి ఘోరమైన నేరాలను వేగంగా నిరోధించడంలో ఈ చట్టం సాయపడుతుందన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్ తక్షణ రిపోర్టింగ్‌ను సులభతరం చేస్తుందని, సాంప్రదాయ అడ్డంకులను అధిగమించి, సకాలంలో రిపోర్టింగ్ అందజేస్తుందని పేర్కొన్నారు. హర్పాల్ సింగ్ కేసు (1981)తో సహా న్యాయపరమైన పూర్వాపరాలు, రిపోర్టింగ్ జాప్యాలను ప్రభావితం చేసే సామాజిక అంశాలను గుర్తించి ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫారమ్ బాధితులు నేరాలను నిరోధించేందుకు వివేకమంతమైన మార్గాన్ని అందజేస్తుందన్నారు. ప్రజల అవగాహన ప్రచారాలు సాంకేతిక ఆవిష్కరణలు మరియు సామాజిక అవగాహన మధ్య అంతరాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఇ-ఎఫ్ఐఆర్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడానికి మరియు వాటి



విశ్వసనీయత మరియు భద్రతకు సంబంధించి ఏవైనా భయాందోళనలను తొలగించడానికి సమర్థవంతమైన కమ్యూనికేషన్ అత్యంత ముఖ్యమైనదని తెలిపారు. పెళ్లి సమయంలో ఇచ్చిన హామీలు, వాగ్దానాలకు సంబంధించిన సామాజిక ఆందోళనలను ప్రత్యేకంగా పరిష్కరించడానికి బి ఎన్ ఎస్ క్లాజ్ 69ని పరిచయం చేసిందని ఈ నిబంధన ఆధారంగా లైంగిక సంపర్క కేసులను పరిష్కరించడానికి 375 మరియు 376 వంటి విస్తృత సెక్షన్‌ల ద్వారా శారీరకంగా మహిళల్ని మోసం చేసే వ్యక్తులకు లక్ష రూపాయల వరకు జరిమానా ఉంటుందన్నారు. బి ఎన్ ఎస్ ఎస్ యొక్క సవరించిన క్లాజ్ 193(3), సి ఆర్ పి సి యొక్క సెక్షన్ 173(2)ని అమలు చేస్తుందని, చట్టాన్ని అమలు చేసేవారికి మరియు బాధితునికి మధ్య సహజీవన సంబంధాన్ని తప్పనిసరి చేస్తూ పోలీసుల విచారణ పథం గురించి ఫిర్యాదుదారుని అప్‌డేట్ చేస్తారు, సమాచారం యొక్క ఎలక్ట్రానిక్ పంపిణీ పారదర్శకతను పెంపొందించే డిజిటల్ యుగాన్ని తెలియజేస్తుందన్నారు.వ్యవస్థీకృత నేరాలు, తీవ్రవాద చర్యలు, మాదకద్రవ్యాల సంబంధిత నేరాలు, లైంగిక నేరాలు, హత్య, యాసిడ్ దాడి, మానవ అక్రమ రవాణా, రాష్ట్రానికి వ్యతిరేకంగా నేరాలు, ఆయుధాలు మరియు మందుగుండు సామగ్రిని అక్రమంగా కలిగి ఉండటం లేదా ఆర్థిక నేరాలు వంటి నేరాలకు పాల్పడితే చేతి సంకెళ్లకు సంబంధించిన ఇటువంటి నిబంధనలు ప్రస్తుతం కొన్ని రాష్ట్ర జైలు మాన్యువల్స్‌లో ఉన్నాయని తెలిపారు.

# జెడ్‌సి అపూర్వ చౌహాన్‌ను కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**- పెండింగ్ పనులను సకాలంలో పూర్తిచేయండీ**
**- సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తాం- ప్రొటోకాల్ పాటించకపోతే సహించేది లేదు - వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై సత్వరం స్పందించండి**









**తెలంగాణవీణ/కూకట్‌పల్లి:** కూకట్ పల్లి జోనల్ కమీషనర్ తో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,నియోజకవర్గ కార్పొరేటర్ల బేటీ. ఈ సందర్భంగా సమస్యల ప్రస్తావన. సత్వర పరిష్కారానికై వినతి పత్రాలు అందించారు.కూకట్ పల్లి నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తిచేయడంతో పాటు, స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాధవరం క్రిష్ణారావు, కూకట్ పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి కోరారు. మంగళవారం ఉదయం కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి, జోనల్ కమీషనర్ కార్యాలయంలో అపూర్వ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించారు. వర్షాకాలంలో నెలకొనే సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ కు సూచించారు. చెరువులు, కుంటలలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడం ద్వారా, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాలాలలో పేరుకుపోయిన చెత్తాచెదారాలు మట్టి(సిల్ట్) తొలగించడం ద్వారా నాలాలు పొంగిపొర్ల కుండా మురుగునీరు పరిసర కాలనీలు, బస్తీలను ముంచెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హాయాంలో సుమారు వందకోట్ల రూపాయలకు పైగా నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులను మొదలుపెట్టడం జరిగిందని, అట్టి పనులను సకాలంలో పూర్తిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్ పనులను పూర్తిచేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం. కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటంతో పాటు, ఎప్పుడు పిలిచినా వచ్చేందుకు సిద్ధమని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. కూకట్పల్లి, మూసాపేట సర్కిళ్లకు చెందిన అధికారులు ఎవరైనా పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే బదిలీ చేసి కొత్తగా సమర్థవంతమైన అధికారులను నియమించాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ల ప్రోటోకాల్ విషయంలో ఏ చిన్న లోటుపాట్లకు తావులేకుండా చూడాలని జోనల్ కమీషనర్ ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్న, ప్రజా ప్రతినిధుల విషయంలో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి, బాలానగర్, ఫతేనగర్, మూసా పేట, అల్లాపూర్, బాలాజీనగర్, కేపీహెచ్బీకాలనీ, కూకట్ప ల్లి డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్లు ముద్దం నర్సింహ్మయాదవ్, ఆవుల రవీందర్రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, సబీహా గౌసుద్దీన్, పగుడాల శిరీషాబాబురావు, మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణరావులు అందించిన వినతి పత్రాలను జోనల్ కమీషనర్ కు అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కార్పొరేటర్లు సూచించిన స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిధులను వెచ్చించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు.

# వినాయక పార్క్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లోగల వినాయక పార్క్ లో నిర్వహించిన, వనమహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు తో కలిసి, ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, వన మహోత్సవం సందర్భంగా, మొక్కలు నాటడం చాలా సంతోషకరమైన విషయం అని,ప్రతి కాలనీలో వనమహోత్సవం హరిత వైభవోత్సవంగా విరాజిల్లునని, కాలనీలు పచ్చని మణిహారంగా మారనుందని,కాలనీలో ప్రధాన రహదారికిరువైపుల మరియు అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగిందని, కాలనీ లో ప్రతి ఒక్కరు బాగసామ్యం అయి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తోసుకోవడం అభినందనియం అని , మొక్కలు నాటడం ద్వారా అపార్ట్మెంట్ వాసులు, చుట్టపక్కల కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు, గత ప్రభుత్వం హయాంలో, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టి, మన తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని మణిహారంగా మార్చడం



జరిగిందని,అటవీ శాతాన్ని పెంచాలన్న సదుద్దేశంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు కోట్ల మొక్కలను నాటి సంరక్షించడంతో పచ్చదనం పరిఢవిల్లు తున్నదని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటుతామని, ఔషద గుణాలు గల మొక్కలు , పండ్ల జాతుల మొక్కలు నాటి ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటి సంరక్షిస్తా మని, హరిత హారం లో మొక్కలు నటాడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచే బాధ్యత తీసుకున్నాం అని, హరితహారం తో తెలంగాణలో అడవుల శాతం పెరిగిందని,లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి వాటిని కాపాడాలి అని, మానవాళిమనుగడకు మొక్కే శ్రీరామ రక్ష, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని ,కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలసు కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలి మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటి,నాటిన మొక్కలను తప్పనిసరి గా సంరక్షించడం ,మొక్కలు నాటాడమే కాదు వాటిని సంరక్షిం చాల్సిన బాధ్యత కూడా మనదే అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అధికారులు యు బి డి మేనేజర్ రఘువీర్ , మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, మాచర్ల భద్రయ్య, రాంచందర్, ఆంజనే యులు,చంద్రమోహన్ సాగర్, సత్యనారాయణ, రవి,జగదీష్, ఆనంద్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**తెలంగాణవీణ,కాప్రా:** కాప్రా సర్కిల్ నాచారం ప్రధాన రహదారిపక్కనే సెల్లార్ నిర్మాణంతో పాటు వెలుస్తున్న బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలని పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. నాచారం ఆరవ వార్డు పరిధిలోని సీఎస్ బ్రదర్స్ పక్కనే అక్రమ సెల్లార్ నిర్మాణం చేపడుతున్నారనీ ఇక్కడి భవనానికి అధికారులిచ్చిన అనుమ తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసి రాకేష్ సర్కిల్ డీసీకి ఫిర్యాదు చేశారు. గతంలో పలు మార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవటం లేదని ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రణాళికాధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సైన్స్ కాలేజ్ ఆవరణలో కాగడ జెండా ఆవిష్కరణ





**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ ఏబీవీపీ ఆధ్వర్యంలో 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ విద్యార్థి దినోత్సవం పురస్కరించుకుంటూ సైన్స్ కాలేజ్ ఆవరణలో కాగడ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి. శ్రీహరి మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ పునర్నిర్మాణమని మహాత్మాకరమైన లక్ష్యంతో ఈ దేశం కోసం విద్యార్థుల సమస్యల కోసం ఎల్లప్పుడూ పనిచేస్తున్నటువంటి ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని తెలియజేశారు.కమల్ సురేష్, సుమన్, అలివేలి రాజు,ఎల్ల స్వామి, శంకర్, శ్రీధర్, గణేష్ సాగర్, శివశంకర్, మరియు విద్యార్థి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**- జలమండలి జిఎంను కోరిన కార్పొరేటర్ శ్రావణ్ కుమార్**

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** వాటర్ వర్క్స్ సైనికపురి డివిజన్ కార్యాలయం లో జనరల్ మేనేజర్ అశోక్ ని కలిసి డ్రైనేజీ పైప్ లైన్స్, బోర్ వెల్స్, సిల్ట్ ఎత్తి వేత, బిల్లుల మోత తదితర సమస్యలపైన చర్చించి వినతి పత్రం అందజేశారు. మల్కాజ్గిరి లో ఉన్న సమస్యల పై యుద్ధ ప్రతిపాదికన చెర్యలు చెప్పట్టాలని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు.స్పందించిన జనరల్ మేనేజర్ అశోక్ తప్పకుండ తొందర్లోనే పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారుఈ కార్యక్రమం లో చాణక్యపూరి సెక్షన్, వాజపేయ్ నగర్ ఏ.ఈ లు నవీన్, డి.జి.ఎం అశ్రీత అద్వాయిట్ కుమార్, గిరి, గోపాల్ సింగి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టు ద్వారా పుష్కలంగా రైతులకు సాగునీరు

- 10 లక్షల ఎకరాలకు అందించడమే లక్ష్యం
- కొద్దిపాటి ఉన్న పెండింగ్ పండ్లు పూర్తి చేస్తాం
- చైనా టెక్నాలజీ తో పంప్ హౌస్ ఏర్పాటు
- అక్కడ ఇంజనీర్లను పిలిపించి ట్రయల్ రన్ చేపిస్తాం
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా పథకాన్ని ప్రారంభిస్తాం
- పూసగూడెం పంప్ హౌస్‌ను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):**పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెం పంప్ హౌస్ ను మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పంపు హౌస్ లో చేపట్టిన పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరించారు. ట్రైలర్ కు సిద్ధంగా ఉన్న మోటార్లను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంపు హౌస్ లో ఏర్పాటు చేసిన మోటర్లు చైనా షాంగై కంపెనీ రూపొందించినవని చైనా నుండి ఆ కంపెనీ ఇంజనీర్లు రావాల్సి ఉందని వచ్చిన అనంతరం పంప్ హౌస్ యొక్క ట్రైలర్ నిర్వహిస్తామని తెలిపారు. అతి త్వరలో చైనా ఇంజనీర్లు రావడానికి భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నదని తెలిపారు. పంపు హౌస్ లో ఇరిగేషన్ ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయినవి తెలిపారు. మోటర్లు చైనావి అయినందువలన వారి ఇంజనీర్ ల సమక్షంలో ట్రయల్ రన్ పూర్తి చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు నెలలో ప్రారంభానికి ప్రయత్నిస్తున్నామని దీంతో గోదావరి జలాలను ఏన్కూరు లింకు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు తరలించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కోరిక అని ఆయన అన్నారు. కృష్ణా జలాలు అనుకున్న సమయంలో శ్రీశైలం నాగార్జునసాగర్ కు రాకపోయినా వైరా ప్రాజెక్టు సాగర్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఆయకట్టుతోపాటు మధ్యలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ గోదావరి జలాలను పంపించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పంప్ హౌస్ లో పంపులు బిగించి నాలుగు సంవత్సరాలు పూర్తయినందువలన ఈ సంవత్సరం తప్పనిసరిగా ట్రయల్ రన్ పూర్తి చేయకపోతే పంపులకు కూడా ప్రమాదం ఉన్నదని నిపుణులు సూచించారని తెలిపారు. ట్రైలర్ త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జూలూరుపాడు టర్నల్ పూర్తి అయ్యే లోపు గోదావరి జలాలను వాడుకుంటూ పంప్ హౌస్ లను వినియోగంలోకి తీసుకురావాలని అలాగే ఈ పంపులు చెడిపోకుండా చూసుకునే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని ఆయన తెలిపారు. ఏన్కూరు టర్నల్ లింక్ కెనాల్ ను అత్యవసర ప్రాతిపదిక పైన ముఖ్యమంత్రి అనుమతితో ఈ నెలలో పూర్తి చేయబోతున్నామని తెలిపారు. టర్నల్ వరకు 104 కిలోమీటర్ల కెనాల్ ను 97 శాతం పూర్తి అయిందని కేవలం మూడు శాతం లైనింగ్ పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అవి కూడా ఈ సీజన్ తర్వాత పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలతో ఈ మూడు పంప్ హౌస్ లను వినియోగించుకోవడంతో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టుకి మీడియం ప్రాజెక్టులు అయినా వైరా లంక సాగర్ కు ఈ సంవత్సరం గోదావరి జలాలను తరలిస్తామని తెలిపారు. వచ్చే సీజన్ నాటికి యాతలకుంట టర్నల్ పనులు పూర్తి చేసి సత్తుపల్లి నియోజకవర్గంలో పాటు అశ్వరావుపేట నియోజకవర్గానికి కూడా నీరు అందిస్తామని తెలిపారు. 7800 కోట్ల రూపాయల ఖర్చుతో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టామని వీటిని వినియోగంలోనికి తేవడంతో పాటు జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరుకు చేరుస్తామని తెలిపారు. అక్కడ మున్నేరు మీద ఆకేరు మీద టర్నల్ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. అత్యవసరం అయినా జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేయాలని, పది కిలోమీటర్ల ఫారెస్ట్ అనుమతి తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఆనాడు 13,500 కోట్లతో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 7800 కోట్లు ఖర్చు చేశామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఈ పంప్ హౌస్ లను వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో సుమారు 7 లక్షల ఎకరాలకు నాగార్జునసాగర్ ఆయకట్టు మూడు లక్షల ఎకరాలకు మొత్తం పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే తన తపనని అంతేకాకుండా ప్రజల కోరిక అని మంత్రి తెలిపారు.

**ఇల్లందుకు కూడా నిరందిస్తాం..**ఇల్లందు నియోజకవర్గానికి కూడా గోళ్ళ పాడు నుంచి నీరు అందించడం సాధ్యం కాలేదని అటవీ అనుమతులు లభించకపోవడం వలన సాధ్యపడలేదని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గానికి తరలిస్తామని ఆయన అన్నారు. గోదావరిపై భాగంలో ఉన్నటువంటి ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా భద్రాచలం నియోజకవర్గానికి తాలిపేరు ప్రాజెక్టు ఉన్నప్పటికీ దుమ్ముగూడెం మండలంలోని 30 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నదని దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అన్ని నియోజకవర్గాలకు నియోజకవర్గానికి కొత్తగా లక్ష ఎకరాల చొప్పున సేద్యం లోనికి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటి పథకానికి కూడా వైరా ప్రాజెక్టు, పాలేరు ప్రాజెక్టు ఉన్నందువల్ల సాగర్ నీరు రాకపోయినా గోదావరి జలాలతో త్రాగునీరు సాగునీరు ఆ గోదావరి తల్లి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇంజనీర్ పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల లోనే ఈ మూడు పంప్ హౌస్ ల ట్రయల్ రన్ పూర్తి చేస్తామని దీని కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులను అభినందిస్తున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే సురేష్ కుమార్ ఇతర ఇంజనీరింగ్ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.




## ఎబివిపి ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కళాశాల వేదికగా ఘణంగా 76వ జాతీయ విద్యార్థి దినోత్సవం

**తెలంగాణ వీణ/ఓయూ:** 76వ జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఓ.యు. ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ మీసాల ప్రసాద్ సార్ విచ్చేసి జెండా ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి పరిషద్ యొక్క ప్రస్థానాన్ని, అంకిత భావాన్ని తెలియజేస్తూ విద్యార్థి ఉద్యమంలో విద్యార్థి పరిషద్ ఉద్యమాన్ని గుర్తు చేశారు. కార్యకర్తల అంకిత భావాన్ని అలాగే ఎన్ని అడ్డంకులు ఎదురైనా నిరంతరం పోరాడే తత్వం అలాగే సమాజ శ్రేయస్సు కోసం పోరాడటం వల్లే 75 వసంతాలు పూర్తి చేసుకున్న కూడా ఈనాటికీ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా అజేయంగా విలసిల్లుతోంది అని అన్నారు ముమ్ముందు కూడా ఇదే స్ఫూర్తితో పని చేసి విద్యార్థి పరిషత్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళాలని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేయడం జరిగింది. తదుపరి ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్ లో సెమినార్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా. మట్ట రాఘవేంద్ర,శ్రీహరి, కమల్ సురేష్, అలివేలి రాజు ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు ,విద్యార్థులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత ఎస్సై ఆత్మహత్య ఘునటపై ప్రభుత్వం స్పందించి సీబీఐ ద్వారా దర్యాప్తు చేపట్టాలి

- బొజ్జ యాదగిరి గుండె సంపత్



**తెలంగాణ వీణ, ఉప్పల్:** దళిత ఎస్సై ఆత్మహత్య ఘటనపై సీబిఐ ద్వారా ఎంక్వయిరీ వేయాలి దళిత జనసమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన దళిత జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర కార్యదర్శి గంగాధర్లతో విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షించే పోలీసు డిపార్టుమెంట్లో కుల వివక్షతను ప్రదర్శించడం దుర్మార్గమన్నారు. దీన్ని దళిత జనసమితి తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకుంటున్న సీఎం రేవంత్రెడ్డి సర్కారు ఈ ఘటనపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. హెూం శాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ తప్పిందన్నారు. దళిత ఎస్సై ఆత్మహత్య ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం, డిప్యూటీ సీఎంలు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. ప్రభుత్వం ఎస్సై కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలనీ కోరారు.

## మల్కాజ్గిరి ఎమ్మెల్యేకి క్యాంప్ కార్యాలయం కేటాయించాలి

- మున్సిపల్ డీసీకి బిఆర్ఎస్ నేతల విన్నతి

**తెలంగాణవీణ,మల్కాజ్గిరి:** మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి క్యాంప్ కార్యాలయాన్ని కేటాయించాలని మున్సిపల్ ఉప కమిషనర్ రాజుకి వినతిపత్రం మంగళవారం బి.ఆర్.ఎస్ నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మేకల రాము యాదవ్,,ఉపేందర్ రెడ్డి,శ్రీరామ్,ఉపేందర్,మల్లేష్ యాదవ్, మహేష్ గౌడ్ ,సతీష్ తదితరులున్నారు.



# చిలుక నగర్ డివిజన్‌లో జోనల్ కమిషనర్‌తో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ పర్యటన

**తెలంగాణ వీణ, ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్లో జిహెచ్ఎంసి ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ తో కలిసి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్నాయని తెలుపుతూ వారి పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా కోరడం జరిగింది.అందులో ముఖ్యంగా పిస్తా హౌస్ చౌరస్తాలో నిరుఉపయోగంగా ఉన్న పార్కు గోడను కుదించి రోడ్డు వెడల్పు చేయాల్సిందిగా తద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా కాలనీలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని కోరడం జరిగింది.అదేవిధంగా విశతత్ ఎంక్లేవ్ కల్వర్టు పనులను వెంటనే మొదలు పెట్టించి కూలిపోయే దశలో ఉన్న కల్వర్టును యుద్ధపాతిపదికన పూర్తి చేయాలని కోరడం జరిగింది.చిల్కానగర్ బొడ్రాయి ప్రాంతంలో ఉన్న పురాతనమైన బావిలో చెత్తా చెదారం మరియు నాచుతో నిండిపోయి దుర్గంధం తో పాటు దోమలు వ్యాప్తిచి పిల్లలకు



ప్రమాదకరంగా మారిందని దాని చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసి దాన్ని వెంటనే శుద్ధి చేయాల్సిందిగా కోరడం జరిగింది.ముఖ్యంగా బోడుప్పల్ నుంచి వచ్చే సీవరేజ్ పైప్ లైన్ చిల్కానగర్ మెయిన్ రోడ్ లో పోచమ్మ టెంపుల్ వద్ద తరచూ పొంగుతుందని నూతన సీవరేజ్ పైప్ లైన్ సాంక్షన్ చేసి పెద్ద పైప్లైన్ కావేరి నగర్ కల్వర్టు వరకు వేయాల్సిందిగా కోరడం జరిగింది.అదేవిధంగా చిల్కానగర్ హిందూ స్మశాన వాటిక ప్రాంతంలో ఉన్న మైదానంలో చెత్తా చెదారం వేస్తున్నారని మొత్తం మైదానాన్ని ఒకసారి పూర్తిగా శుభ్రపరచాల్సిందిగా అక్కడ ఉన్న బోల్డర్స్ ని కూడా తొలగించాల్సిందిగా కోరడం జరిగింది. చిల్కానగర్ లోని ఆదర్శనగర్ హిందూ స్మశాన వాటిక మూడు కోట్ల పనులకు టెండర్ పూర్తి అయిన సందర్భంగా వెంటనే ఇనాగ్రేషన్ చేసిన వెంటనే పనులు పూర్తయ్యే విధంగాఅధికారులకు ఆదేశించాల్సిందిగా విన్నవించుకోవడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు,ఈఈ నాగేందర్, డిఈ చందన, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల కొండలరెడ్డి ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, ఫోటో బాలు, శ్యామ్ మొదలగువారు పాల్గొన్నారు.

అన్నానగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అన్నానగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవ వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ గారు, అమ్మవారి కరుణా కటాక్షాలుతో కంటోన్మెంట్ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిపై అమ్మవారి అనుగ్రహం ఉండాలని ఆ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు...ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ రాజేష్ యాదవ్,శ్రీశైలం గౌడ్,నరసింహులు గౌడ్, రాజు గౌడ్,కుమార్ గౌడ్,సతీష్ గౌడ్, అన్నా నగర్ మురళి, తోకల కుమార్,నాగరాజు,ఆలయ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



- తెలంగాణ వీణ/కంటోన్మెంట్





# టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్..



భారత పురుషుల క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియమితులైనట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి ధృవీకరించింది.

# వామ్మో.. ఒక్కో ఎపిసోడ్‌కి లక్షల్లో రెమ్యూనరేషన్.. ‘దాదాగిరి’ రియాలిటీ షో క్రేజ్ మాములుగా లేదుగా..

టీమిండియా మాజీ క్రికెటర్, బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ప్రస్తుతం క్రికెట్ వ్యాఖ్యాతగా కనిపిస్తున్నారు.దీనితో పాటు, అతను బెంగాలీ టీవీ ఛానెల్‌లో రియాలిటీ షోను కూడా హోస్ట్ చేస్తున్నాడు. సౌరవ్ గంగూలీ 2009 నుంచి ఈ రియాలిటీ షోను హోస్ట్ చేస్తున్నాడు. ప్రస్తుతం రియాలిటీ షో పదవ సీజన్‌ను హోస్ట్ చేస్తున్నాడు. బెంగాల్‌లో సినీ నటుల కంటే ఎక్కువ పాపులర్ అయిన గంగూలీ రియాల్టీ షోకి సహజంగానే టీఆర్‌పీ రేటింగ్ ఎక్కువగా ఉంటుంది. అందుకు తగ్గట్టుగానే ఆ షో హోస్ట్‌గా వ్యవహరించినందుకు గంగూలీకి భారీ జీతం వస్తుంది. ఆ షో పేరు ‘దాదాగిరి’.సౌరవ్ గంగూలీ 2009 నుంచి ‘దాదాగిరి’ అనే రియాల్టీ షోకి హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని వివిధ జిల్లాల నుంచి పోటీదారులను ఎంపిక చేసే క్విజ్ షో. ఈ క్విజ్ షోకి ఫన్నీ యాంగిల్ కూడా ఇస్తుంటారు. ఈ షో ‘కౌన్ బనేగా కరోడ్‌పతి’ వంటి సీరియస్‌నెస్, హాస్యం రెండింటినీ మిక్స్ చేసి నిర్వహిస్తున్నారు. అనేక రౌండ్లు ఉన్న ఈ



షోలో ప్రైజ్ మనీ భారీగానే ఉంది. కానీ, సౌరవ్ గంగూలీ షోలో పాల్గొన్న అందరి కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడు.పదో సీజన్ కోసం సౌరవ్ గంగూలీ ఈ షో ద్వారా భారీ మొత్తంలో సంపాదిస్తున్నాడు. ఒక్కో ఎపిసోడ్‌కి గంగూలీకి రూ.50 లక్షల పారితోషికం తీసుకుంటున్నాడంట. ఈ షో ద్వారా సౌరవ్ గంగూలీ నెలకు దాదాపు నాలుగు కోట్ల రూపాయలు జేబులో వేసుకుంటున్నాడు. ఇది బెంగాల్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన షో. ఇది వారానికి రెండు రోజులు మాత్రమే ప్రసారం అవుతుంది.సౌరవ్ గంగూలీ 2009 నుంచి ఈ షోను హోస్ట్ చేస్తున్నాడు. అయితే మూడవ సీజన్‌లో గంగూలీ స్థానంలో బెంగాలీ బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి వచ్చారు. కానీ అతను ఆ సీజన్ తర్వాత తొలగించబడ్డాడు. గంగూలీకి తిరిగి వచ్చాడు. గంగూలీ కాస్త సీరియస్ స్వభావాన్ని కలిగి ఉన్నప్పటికీ, కంటెస్టెంట్స్‌తో లైట్ జోకులు వేస్తుంటాడు.

# చరిత్ర సృష్టించిన భారత్.. ఐసీసీ అవార్డుల్లో తొలిసారి ఇలా!

ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుల్లో భారత క్రికెటర్లు సత్తాచాటారు. జూన్ నెలకుగానూ మెన్స్ క్రికెట్‌లో జస్‌ప్రీత్ బుమ్రాకు అవార్డు దక్కింది. టీ20 ప్రపంచకప్‌లో భారత్ విజయం సాధించడంతో బుమ్రా ప్రధాన పాత్ర పోషించిన విషయం తెలిసిందే.ప్రత్యర్థి బ్యాటర్ సింగిల్ తీయడానికి కూడా తీవ్రంగా శ్రమించేలా బుల్లెట్ లాంటి బంతులను బుమ్రా సంధించాడు.మ్యాచ్ చేజారుతున్న ప్రతి సందర్భంలో బౌలింగ్‌కు వచ్చి భారత్‌ను తిరిగి పోటీలోకి తెచ్చాడు. అందుకే ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు కూడా బుమ్రాకే దక్కింది. ఇప్పుడు ఐసీసీ మరోసారి బుమ్రాను మెచ్చింది. మంత్ అవార్డుకు పోటీలో ఉన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, అఫ్గానిస్థాన్ బ్యాటర్ రహ్మనుల్లా గుర్బాజ్‌ను అధిగమించి బుమ్రా అవార్డు గెలుచుకున్నాడు. కాగా, ఐసీసీ మంత్ అవార్డు పొందడం బుమ్రాకు ఇదే తొలిసారి.మరోవైపు భారత మహిళా స్టార్ క్రికెట్ స్మృతి మంధాన ఉమెన్స్ క్రికెట్‌లో అవార్డు సాధించింది. జూన్



నెలకుగానూ ఉత్తమ క్రికెటర్‌గా ఘనత సాధించింది. అయితే ఈ క్రమంలో భారత్ చరిత్ర సృష్టించింది. ఒకే నెలలో ఐసీసీ మెన్స్, ఉమెన్స్ అవార్డులను అందుకున్న తొలి దేశంగా భారత్ చరిత్రకెక్కింది. 2021 నుంచి ఐసీసీ మంత్ అవార్డులు ఇస్తున్న విషయం తెలిసిందే. ఇలా ఒకే దశం నుంచి డబుల్ విన్ మార్చ్ దక్కడం ఇదే తొలిసారి.కాగా, స్మృతి మంధాన సూపర్ ఫామ్‌లో ఉన్న విషయం తెలిసిందే. భారత పర్యటనకు వచ్చిన దక్షిణాఫ్రికా బౌలర్లకు స్మృతి చుక్కలు చూపిస్తోంది. ఫార్మాట్‌లో సంబంధం లేకుండా సెంచరీ, హాఫ్ సెంచరీలతో పరుగుల వరద పారిస్తుంది. వన్డే సిరీస్‌లో 117, 136, 90 పరుగులు చేసింది. ఇక ఏకైక టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 149 పరుగులు సాధించింది. తొలి టీ20లో 46 పరుగులు చేసింది.

# భారత బౌలర్ల జోరు.. పెవిలియన్‌కు సఫారీల ‘క్యూ’



సిరీస్ విజేతను నిర్ణయించే మూడో టీ20లో భారత బౌలర్లు చెలరేగుతున్నారు. భారీ స్కోర్లతో విరుచుకుపడుతున్న సఫారీ బ్యాటర్లను బెంబేలెత్తిస్తున్నారు.టాస్ ఓడిన సఫారీలను వణికిస్తూ పవర్ ప్లేలోనే శ్రేయాంక, పూజాలు బ్రేక్ ఇవ్వగా.. సీనియర్ స్పిన్నర్ డేంజరస్ తంజిమ్ బ్రిట్స్(20)ను వెనక్కి పంపి మరింత జోష్ నింపింది. స్వల్ప వ్యవధిలో మూడు వికెట్ల పడడంతో పర్యాటక జట్టు కష్టాలు పెరిగాయి. ప్రస్తుతం ఎలెనె బొస్చ్(13), కొలే ట్రయాన్(4)లు ఆడుతున్నారు. 10 ఓవర్లకు దక్షిణాఫ్రికా స్కోర్.. 57/3.టాస్ ఓడిన దక్షిణాఫ్రికాకు ఆదిలోనే షాక్ తగిలింది. గత రెండు మ్యాచుల్లో తేలిపోయిన ఇండియన్ బౌలర్లు పవర్ ప్లేలోనే రెండు బిగ్ వికెట్లు తీశారు. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ లారా వొల్వార్డ్ (9)ను ఔట్ చేసిన శ్రేయాంక పాటిల్ ఇండియాకు బ్రేకిచ్చింది.

# ద్రవిడ్ నాకు ‘వర్క్ వైఫ్’ - రోహిత్ శర్మ ఎమోషనల్ పోస్ట్

టీమిండియా కోచ్ పదవికి గుడ్‌బై చెప్పిన రాహుల్ ద్రవిడ్ గురించి కెప్టెన్ రోహిత్ శర్మ సుదీర్ఘమైన ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. అమెరికా–వెస్టిండీస్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో రోహిత్ సేన విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే.భారత జట్టు ఛాంపియన్‌గా నిలవడంలో కెప్టెన్‌గా రోహిత్, కోచ్‌గా ద్రవిడ్ కీలక పాత్ర పోషించారు.అయితే ఈ మెగాటోర్నీ ముగిసిన తర్వాత కోచ్ పదవికి ద్రవిడ్, టీ20 ఫార్మాట్ రోహిత్ వీడ్కోలు పలికారు. 2021 టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా ఘోర వైఫల్యం అనంతరం కోచ్ బాధ్యతలను ద్రవిడ్ అందుకున్నాడు. అదే సమయంలో రోహిత్ శర్మ కూడా కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నాడు.వీరిద్దరి కాంబినేషన్‌లో టీమిండియా ఎన్నో ఘనతలు సాధించింది.భారత జట్టును 2022 టీ20 వరల్డ్ కప్‌లో సెమీస్‌కు, 2023 వరల్ట్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు, 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌కు, అలాగే 2024 టీ20 వరల్డ్ కప్‌లో విజేతగా నిలవడంలో ద్రవిడ్, రోహిత్‌ది ప్రధాన పాత్ర. ఈ నేపథ్యంలో రాహుల్ ద్రవిడ్‌తో ఉన్న అనుబంధాన్ని రోహిత్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నాడు. ద్రవిడ్‌ను తన వర్క్ వైఫ్ అని తన భార్య రితికా సజ్‌దేహ్ పేర్కొనడం కరెక్టే అని రోహిత్ అన్నాడు. ద్రవిడ్ తన పని భాగస్వామి ఇలా పరోక్షంగా పేర్కొన్నాడు. “ప్రియమైన రాహుల్



ద్రవిడ్... సరైన పదాలతో నా భావాలను వ్యక్తపరచడానికి ప్రయత్నిస్తున్నాను. అయితే అది సరిగ్గా చేస్తానో లేదో తెలియదు. ఇది ఓ ప్రయత్నమే. మిమ్మల్ని ఆరాధించే లక్షల మందిలా నేను కూడా చిన్నతనం నుంచే అభిమానించేవాడిని. మీతో ఇంత దగ్గరగా కలిసి పనిచేయడం అదృష్టమే. మీరు ఈ ఆటలో సమర్థులు. కానీ మీకు దక్కిన విజయాలు, ప్రశంసలు గడప అవతలే పెట్టి కోచ్‌గా మా దగ్గరకు వచ్చారు. మీతో ఏమైనా పంచుకునేంతలా దగ్గరయ్యారు”“ఇంత కాలం తర్వాత కూడా ఆట పట్ల మీకు ఉన్న వినయం, ప్రేమ నిజంగా బహుమతే. మీ నుంచి ఎంతో నేర్చుకున్నాను. ప్రతి జ్ఞాపకం ఎంతో విలువైనది. మా భార్య మిమ్మల్ని నా వర్క్ వైఫ్ అంటుంది. అలా అనడం కూడా అదృష్టమే. మీ ఆయుధగారంలో ప్రపంచకప్ ఒక్కటే మిస్ అయ్యింది. దాన్నిమనం కలిసి సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. రాహుల్ భాయ్ మిమ్మల్ని నా నమ్మకస్థుడు, నా కోచ్, నా ఫ్రెండ్‌గా పిలవడం గొప్ప అదృష్టం” అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు.

# చెస్ ఫ్రాంఛైజీ సహ యజమానిగా అశ్విన్.. విశ్వనాథన్ ఆనంద్ హర్షం

**ఇంటర్నెట్ డెస్క్:** క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ చెస్ ఫ్రాంఛైజీకీ సహ యజమాని అవ్వడం పట్ల చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ హర్షం వ్యక్తంచేశాడు.టెక్ మహింద్రా, ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న గ్లోబల్ చెస్ లీగ్ రెండవ ఎడిషన్‌లో పాల్గొనే కొత్త జట్టైన అమెరికన్ గాంబిట్స్‌లో అశ్విన్ వాటాలను కొనుగోలు చేశాడు. “చదరంగం ప్రపంచంలోకి ప్రవేశించిన మీ ఫ్రాంఛైజీకి స్వాగతం. క్రికెట్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మీరు అమెరికన్ చెస్ లీగ్‌లో అదే స్ఫూర్తిని నింపుతారని ఆశిస్తున్నాను” అని విశ్వనాథ్ ఆనంద్ ఎక్స్ ఖాతాలో పంచుకున్నాడు.అక్టోబరు 3 నుంచి 12 వరకూ జరగనున్న రెండో ఎడిషన్ కోసం ఆరు ఫ్రాంఛైజీలను సోమవారం ప్రకటించారు. ప్రముఖ వ్యాపారవేత్త ప్రచుర పీపీ వెంకట్ కె.నారాయణ, అశ్విన్ యాజమాన్యంలోని అమెరికన్ గాంబిట్స్ చింగారి టైటాన్స్ స్థానాన్ని భర్తీ చేస్తుంది. “అమెరికన్ గాంబిట్స్‌ను చదరంగ ప్రపంచానికి పరిచయం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. అచంచలమైన సంకల్పంతో మా జట్టును పునర్నిర్మించాలని అనుకుంటున్నాం. దీనికి సహ యజమానిగా ఉన్నందుకు సంతోషిస్తున్నాను” అని అశ్విన్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు.



# సిరాజ్‌కు సీఎం రేవంత్ భారీ బహుమతి.. ప్రభుత్వ ఉద్యోగంతో పాటు!

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీ20 వరల్డ్ కప్ విజేత మహ్మద్ సిరాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశాడు. ఇటీవల వెస్టిండీస్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్‌లో భారత్ విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే.టీమిండియా ఛాంపియన్‌గా నిలవడంలో హైదరాబాదీ పేసర్ సిరాజ్ తనవంతు కీలక పాత్ర పోషించాడు. గ్రూప్ స్టేజ్‌లో మాత్రమే తుదిజట్టులో చోటు దక్కినప్పటికీ, బంతితో పాటు బ్యాటుతో అలరించాడు.పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ప్రధాన బ్యాటర్లు తడబడిన వేళ సిరాజ్ అజేయంగా ఏడు పరుగులు సాధించాడు. ఇవి విజయం ఎంతో కీలక పాత్ర పోషించాయి. ఇక ఈ టోర్నీలో ఫీల్డింగ్‌లోనూ సిరాజ్ అద్భుత ప్రదర్శన చేశాడు. కాగా, ఇటీవల స్వదేశానికి వచ్చిన సిరాజ్ టీమిండియాతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఆ తర్వాత ముంబై విక్టరీ పరేడ్‌లో పాల్గొన్నాడు.అనంతరం హైదరాబాద్‌కు వచ్చిన లోకల్ బాయ్‌కు ఘన స్వాగతం లభించింది. మెహదీపట్నంలోని సరోజని ఐ హాస్పటల్ నుంచి ఈద్గా మైదానం వరకు జరిగిన రోడ్ షోలో అభిమానులు నీరాజనం పలికారు. కాగా, ప్రయాణ అలసటతో కొన్ని రోజులు ఇంటికి పరిమితమైన సిరాజ్ ఇవాళ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశాడు. టీమిండియా జెర్సీని సీఎంకు బహుకరించాడు. కాగా, ఈ నేపథ్యంలో టీ20 వరల్డ్ కప్ ఛాంపియన్ సిరాజ్‌ను రేవంత్ అభినందించారు. అంతేగాక బహుమతి ప్రకటించారు.సిరాజ్‌కు ప్రభుత్వం ఉద్యోగంతో పాటు ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ పరిసరాల్లో స్థలం గుర్తించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కాగా, ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజహరుద్దీన్ పాల్గొన్నారు.



## గేమ్ ఛేంజర్ టీమ్‌లో కదలిక.. ఫుల్ ఖుషీలో చెర్రీ ఫ్యాన్స్



నిన్న మొన్నటి వరకు గేమ్ చేంజర్ విషయంలో నిర్మాతల నుంచి యాక్టర్ల వరకు అందరూ సైలెంట్ మోడ్‌లోనే ఉన్నారు. ఎవర్నీ ఏం అడిగిన అన్ని డైరెక్టర్‌కే తెలుసంటూ దాటేశారు. కానీ సడన్‌గా సీన్ మారింది. ఒక్కసారిగా మూవీ టీమ్‌లో కదలిక కనిపిస్తోంది. ఈ జోరు చూసి ఫుల్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు ఫ్యాన్స్. ఇండియన్ 2 ప్రమోషన్‌లో గేమ్ చేంజర్ కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు శంకర్. రామ్ చరణ్ పార్ట్ కంప్లీట్ అయ్యిందనీ, మరో పది, పదిహేను రోజుల ప్యాచ్ వర్క్ మాత్రమే పెండింగ్ అంటూ క్లారిటీ ఇచ్చారు. ఈ అప్‌డేట్‌తో పాటు మరో ఇంట్రస్టింగ్ కామెంట్ చేశారు శంకర్. ఈ విషయంలో నిర్మాత, యాక్టర్స్ ఎవరిని ఏం అడిగిన అందరూ శంకర్ వైపు చూపిస్తున్నారంటూ ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు అలాంటిదేం లేదన్నారు శంకర్. అనేది పూర్తిగా కలెక్టివ్ వర్క్ అని, అందరం కలిసే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ అప్‌డేట్ తరువాత గేమ్ చేంజర్ టీమ్‌లో కదలిక కనిపిస్తోంది. హీరో రామ్ చరణ్‌తో పాటు నిర్మాణ సంస్థ కూడా షూటింగ్ అప్‌డేట్‌ను షేర్ చేస్తూ ట్వీట్ చేయటంతో త్వరలోనే రిలీజ్ డేట్ విషయంలో కూడా క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉందని హ్యాపీగా ఫీల్ అవుతున్నారు ఫ్యాన్స్.

## యశ్ 'టాక్సిక్' మూవీలో విలన్‌గా కనిపించబోతున్న స్టార్ హీరో..



'కేజీఎఫ్' సిరీస్ తో పాన్ ఇండియన్ మార్కెట్ ని షేక్ చేసిన కన్నడ హీరో యశ్.. ఆ తరువాత ఇప్పటివరకు మరో సినిమాని ఆడియన్స్ ముందుకు తీసుకు రాలేదు. కేజీఎఫ్ 2 రిలీజైన ఏడాది తరువాత టాక్సిక్ అనే సినిమాని అనౌన్స్ చేసారు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఈ సినిమాని డైరెక్ట్ చేస్తున్నారు. నటిగా కెరీర్ స్టార్ట్ చేసిన గీతూ మోహన్ దాస్ దర్శకురాలిగా రెండు సినిమాలు మాత్రమే చేసారు. ఇక ఇప్పుడు కేజీఎఫ్ వంటి సక్సెస్ తో ఉన్న యశ్ తో భారీ ప్రాజెక్ట్ చేసే భాద్యతని తీసుకున్నారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ కాస్టింగ్ గురించిన వివరాలు ఇప్పటివరకు రాలేదు. కానీ ఫిలిం వర్గాల్లో మా త్రం కొన్ని వార్తలు వినిపిస్తున్నాయి. అవి ఏంటంటే హీరోయిన్ గా కియారా అద్వానీ నటిస్తుందని, ఇక మరో ముఖ్య పాత్రలో కాజోల్ లేదా నయనతార కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తుంది. ఈ వార్తలు ఇలా ఉంటే.. తాజాగా మూవీలో విలన్ గా కనిపించబోయే నటుడి వార్త వైరల్ గా మారింది. ఈ సినిమా లో యశ్‌కి విలన్‌గా ఓ మలయాళ స్టార్ హీరో కనిపించబోతున్నారట. 2018 సినిమాతో సౌత్ టు నార్త్ మంచి ఫేమ్‌ని సంబంధించిన టోవినో థామస్.. టాక్సిక్ లో విలన్ గా చేయబోతున్నారట. ఈ సినిమా కథ ఇంటర్నేషనల్ డ్రగ్ మాఫియా నేపథ్యంతో సాగుతుందట. కేజీఎఫ్ సినిమా మాదిరి ఈ మూవీలో కూడా యశ్ గ్రే షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నారట. ఇక ఆ పాత్రకి పోటీగా ఢీ అంటే ఢీ అనే పాత్రలో టోవినో థామస్ కనిపించబోతున్నారని టాక్. మరి ఈ వార్తలో ఎంత నిజముందో తెలియాలంటే అఫీషియల్ అప్డేట్ రావాల్సిందే. కాగా ఈ మూవీని 2025 సమ్మర్ లోరిలీజ్ చేయబోతున్నట్లుఆల్రెడీ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.

## శంకర్‌తో సినిమాకు సిద్ధమవుతున్న తారక్..



తమిళ్ ఇండస్ట్రీలో దాదాపు 25 సంవత్సరాల నుంచి నెంబర్ వన్ స్టార్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్నాడు శంకర్. తన సినిమాలో వైవిధ్య కథాంశం ఉండడమే కాదు.. ఆయన సినిమాలు ఒక విజువల్ వండర్ గా ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందుకే శంకర్ డైరెక్షన్లో ఓ సినిమా వస్తుంది అంటే ప్రేక్షకుల్లో మొదటి నుంచే మంచి అంచనాలు ఏర్పడతాయి. ఇక ప్రస్తుతం శంకర్ భారతీయుడు 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇక ఈ సినిమాతో పాటూ రామ్ చరణ్ గేమ్ చేంజర్ సినిమాకు కూడా శంకర్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇండియన్ 2 రిలీజ్ హడావిడి పూర్తయిన వెంటనే శంకర్ గేమ్ చేంజర్‌పై ఫుల్ ఫోకస్ పెడతాడని టాక్.

## భారతీయుడు సందేశం సమాజానికి చేరాలి

"ప్రపంచంలో జనాభా పెరుగుతున్న కొద్దీ కరప్షన్ పెరిగిపోతోంది. లంచాల నిర్మూలనకు మనం గట్టిగా ప్రయత్నించడం లేదు. ఈ అంశాలతో రూపొందిన చిత్రం 'భారతీయుడు 2'. ఈ సినిమాలోని సందేశం సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరాలి" అని కమల్‌హాసన్ అన్నారు. శంకర్ దర్శకత్వంలో కమల్‌హాసన్ హీరోగా నటించిన చిత్రం 'భారతీయుడు 2'. సిద్ధార్థ్, బాబీ సింహా, రకుల్‌ప్రీత్ సింగ్ ఇతర పాత్రల్లో నటించారు. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ పతాకాలపై సుభాస్కరన్ నిర్మించారు. ఈ చిత్రం తెలుగులో 'భారతీయుడు 2', తమిళంలో 'ఇండియన్ 2', హిందీలో 'హిందుస్థానీ 2' పేరుతో ఈ నెల 12న విడుదల కానుంది. తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్‌ఎల్‌పీ, శ్రీ లక్ష్మి మూవీస్ విడుదల చేస్తున్నాయి. సోమవారం జరిగిన సమావేశంలో కమల్‌హాసన్ మాట్లాడుతూ– "నా కెరీర్ ఆరంభంలో తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో సినిమాలు చేసినా సరైన హిట్టు పడలేదు. తెలుగులో నాకు 'మరోచరిత్ర, ఆకలి రాజ్యం, సాగర సంగమం, స్వాతి ముత్యం' వంటి ఎన్నో హిట్స్ వచ్చాయి. తెలుగు ప్రేక్షకులే నన్ను స్టార్‌ని చేశారు. బాలచందర్‌గారు, విశ్వనాథ్‌గారు నన్నెంతో ప్రోత్సహించారు" అన్నారు. "'భారతీయుడు'కి సీక్వెల్ తీయాలని ముందు అనుకోలేదు. అయితే కరప్షన్ వార్తలు చదివినప్పుడు నాకు సేనాపతి గుర్తుకు వచ్చేవాడు. ఆ ఆలోచనతో 'భారతీయుడు 2' తీశాను" అన్నారు శంకర్. "వినోదం, సందేశంతో తీసే సినిమాలు అద్భుతంగా ఉంటాయి. 'భారతీయుడు'ని తెలుగులో భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నాం" అన్నారు నిర్మాత సురేష్‌బాబు.

## మహేశ్ ద్విపాత్రాభినయం.. విలన్‌గా కూడా..?



మహేశ్‌బాబు విలన్ పాత్రలో కనిపిస్తే ఎలా ఉంటారు? అనే చర్చ జరుగుతోంది. ఈ చర్చకు కారణం లేకపోలేదు. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మహేశ్ రెండు పాత్రల్లో కనిపిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఒకటి హీరో పాత్ర అన్నది కన్ఫర్మ్. రెండోది విలన్ అని సమాచారం. కాగా విలన్ పాత్రకు మలయాళ నటుడు పృథ్వీరాజ్‌ని అనుకున్నారనే వార్త వచ్చింది. ఆ తర్వాత విక్రమ్ పేరు వినిపించింది. అయితే ఈ రెండు పాత్రలనూ మహేశ్‌బాబుతోనే చేయించాలని రాజమౌళి అనుకుంటున్నారట. ఆఫ్రికాలోని అమేజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ సినిమాలో మహేశ్ కొత్త లుక్‌లో కనిపించనున్నారు. ఈ మధ్య కండలు తిరిగిన దేహం, కాస్త లెంగ్త్ హెయిర్, గడ్డంతో కొత్తగా కనిపిస్తున్నారు మహేశ్. రాజమౌళి సినిమా కోసమే ఇలా మేకోవర్ అయ్యారని సమాచారం. త్వరలో ఈ చిత్రం షూటింగ్‌ని ఆరంభించాలని అనుకుంటున్నారు. మరి... ఈ సినిమాలో మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారా? అదే నిజమైతే హీరో... విలన్‌గానా? లేక రెండు పాజిటివ్ క్యారెక్టర్సా? అనేది తెలియాల్సి ఉంది.

## లెహంగాలోనే మెరిసిన సైఫ్ డాటర్.. సారా అలీ ఖాన్ అందమైన ఫోటోస్..



బాలీవుడ్‌లో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్లలో సారా అలీ ఖాన్ ఒకరు. బీటౌన్ సైఫ్ అలీఖాన్ కూతురిగా సినీరంగంలోకి అడుగుపెట్టి తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. సహజ నటనతో ప్రశంసలు అందుకుంది. దివంగత హీరో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ సరసన కేదార్ నాథ్ తో బాలీవుడ్ సినీరంగంలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్‌లో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్లలో సారా అలీ ఖాన్ ఒకరు. బీటౌన్ సైఫ్ అలీఖాన్ కూతురిగా సినీరంగంలోకి అడుగుపెట్టి తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. సహజ నటనతో ప్రశంసలు అందుకుంది.

## దర్శన్ మెడకు రేణుకాస్వామి హత్యకేసు.. పక్కా ఆధారాలు లభ్యం?



రేణుకా స్వామి హత్య కేసు ఇప్పుడు బలపడింది. నిందితులు మరింత కష్టాలను ఎదుర్కొనాల్సి రావచ్చు. నేరం జరిగిన ప్రదేశంలో లభించిన వేలిముద్రలు నిందితుల వేలిముద్రలతో సరిపోలాయి. చిత్రదుర్గ రేణుకా స్వామి హత్య కేసులో దర్శన్ అండ్ కో ప్రమేయం ఉంది. ఈ కేసులో రెండో నిందితుడు దర్శన్ పరప్పన అగ్రహార జైలులో ఉన్నాడు. మొదటి నిందితురాలు పవిత్ర గౌడ సహా నిందితులందరూ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. 13 మంది నిందితులు పరప్పన అగ్రహార జైలులో ఉండగా, నలుగురు నిందితులు తుమకూరు జైలులో ఉన్నారు. రోజురోజుకు ఈ కేసు కొత్త మలుపు తిరుగుతోంది. ఇప్పుడు రేణుకా స్వామి హత్య కేసు మరింత బలపడింది. నిందితుల వేలిముద్ర సరిపోలినట్లు సమాచారం. రేణుకాస్వామి హత్య కేసుకు సంబంధించి ఎఫ్ఎస్ఎల్ నుంచి నివేదిక వచ్చింది. నివేదికలో షాకింగ్ అంశాలున్నాయని, నిందితుల వేలిముద్రలు నిర్ధారణ అయ్యాయని చెబుతున్నారు. దాడిలో ఉపయోగించిన వస్తువులు, చిత్రదుర్గ నుంచి రేణుకాస్వామిని తీసుకెళ్లిన వాహనం, నిందితుల ఇళ్లలోనూ వేలిముద్రలు సేకరించారు. వీటన్నింటిని నిందితుల వేలిముద్రల నమూనాలతో పాటు బెంగళూరు, హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ కేంద్రాలకు పంపించారు. ప్రస్తుతం రెండు కేంద్రాల నుంచి నివేదిక రాగా, నేరం జరిగిన ప్రదేశంలో లభించిన వేలిముద్రలు, పది మందికి పైగా నిందితుల వేలిముద్రలతో సరిపోలినట్లు తెలుస్తోంది. 10 మందికి పైగా నిందితుల వేలిముద్రలు సరిపోలినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే దర్శన్, పవిత్ర గౌడ వేలిముద్రలు మ్యాచ్ అయ్యాయా లేదా అనే దానిపై స్పష్టమైన సమాచారం లేదు.

## సక్సెస్‌ఫుల్ త్రిష.. ముందున్న సవాళ్లివే !!



త్రిష కృష్ణన్ పేరు ఇప్పుడు ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో ట్రెండింగ్‌లో ఉంది. 'ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో నటీమణి అందంగా ఉందంటే అందులో గొప్పేం లేదు. అదే ఇండస్ట్రీకి వచ్చిన 20 ఏళ్ల తర్వాత కూడా ఓ నటీమణి అందంగా ఉందంటే అది గొప్ప విషయమే. తప్పకుండా మనం అందరం మాట్లాడుకోవాల్సిన అంశమే' అంటూ త్రిష గురించి విజయ్ చెప్పిన మాటలు ఇప్పటికీ తమిళనాడులో వైరల్ అవుతూనే ఉన్నాయి. త్రిష కృష్ణన్ పేరు ఇప్పుడు ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో ట్రెండింగ్‌లో ఉంది. 'ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో నటీమణి అందంగా ఉందంటే అందులో గొప్పేం లేదు. అదే ఇండస్ట్రీకి వచ్చిన 20 ఏళ్ల తర్వాత కూడా ఓ నటీమణి అందంగా ఉందంటే అది గొప్ప విషయమే. తప్పకుండా మనం అందరం మాట్లాడుకోవాల్సిన అంశమే' అంటూ త్రిష గురించి విజయ్ చెప్పిన మాటలు ఇప్పటికీ తమిళనాడులో వైరల్ అవుతూనే ఉన్నాయి. సెకండ్ ఇన్నింగ్స్ లో అంతలా ఛార్మ్ చూపిస్తున్నారు త్రిష. ఓ వైపు అందం, మరో వైపు అభినయంతో అందరినీ ఆకట్టుకుంటున్నారు. తెలుగు, తమిళ్, మలయాళం అనే తేడా లేకుండా వరుసగా ప్రాజెక్టులకు సైన్ చేస్తూ... సౌత్ క్వీన్ చాలా బిజీగా ఉన్నారని అనిపించుకుంటున్నారు. తమిళంలో ఇప్పుడు కమల్‌హాసన్ థగ్‌లైఫ్‌లో ఆమే నాయిక. అజిత్ విడాముయర్చిలోనూ ఆమే నాయిక. విజయ్ నెక్స్ట్ లో త్రిష నటిస్తారనే టాక్ ఎలాగూ ఉంది. మలయాళంలో రామ్, ఐడెంటిటీ ల్లో నటిస్తున్నారు. ఇన్నిచోట్లా సాఫీగా సాగినా, ఓ రెండు చోట్ల మాత్రం ప్రూవ్ చేసుకోవాల్సిన సిట్యువేషన్‌లో ఉన్నారు చెన్నై సుందరి. తెలుగులో స్టాలిన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటిస్తున్నారు త్రిష కృష్ణన్. విశ్వంభర షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని సెవన్ ఏకర్స్ లో శరవేగంగా జరుగుతోంది. సీనియర్ హీరోయిన్లలో గోల్డెన్ స్టార్‌గా పేరు తెచ్చుకుంటున్న త్రిషకి ఇప్పుడు విశ్వంభర హిట్ అత్యవసరం. అలాగే ఆమె నటిస్తున్న వెబ్ సీరీస్ బృంద. డ్రామా, మిస్టరీ, క్రైమ్ థ్రిల్లర్ తరహా సబ్జెక్టుతో సాగుతుంది. బృందలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తారు త్రిష. చెడు మీద మంచి చేసే పోరాటంగా సాగింది టీజర్. గతంలో పలు లతో ఓటీటీలో కనిపించిన చెన్నై సుందరి, ఇప్పుడు ఓటీటీలో డెబ్యూ సీరీస్‌తో ప్రూవ్ చేసుకోవాల్సి ఉంది.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written